సాక్షి
అనకాపల్లి

ఆదివారం । 22 । అక్టోబర్ । 2023

న్యూస్‌రీల్

రూ.10 లక్షలతో అన్నమయ్య పార్కు అభివృద్ధి



అన్నమయ్యపార్కును పరిశీలిస్తున్న ఎంపీ సత్యవతి

అనకాపల్లిటౌన్: స్థానికశారదానదిఒడ్డున ఉన్న అన్నమయ్యపార్కు అభివృద్ధికి తనకోటా నిధులు రూ.10లక్షలు విడుదల చేసినట్టు ఎంపీ బి.వి.సత్యవతి తెలిపారు. శనివారం పార్కు పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కుచుట్టూ ఉన్న పిచ్చిమొక్కల తొలగింపు, అన్నమయ్య విగ్రహం చుట్టూ దిమ్మ నిర్మించడంతో పాటు ఇతర పనులకు ఈ నిధులు ఖర్చుచేయనున్నట్టు తెలిపారు. పార్కులో వివిధ రకాలైన మొక్కలునాటి, వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి బీశెట్టి జగన్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకు చర్యలు

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహనరావు



వరి పొలాలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

బుచ్చెయ్యపేట: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా వ్యవసాయశాఖాధికారి మోహనరావు తెలిపారు. వ్యవసాయ, అనుబంధశాఖల అధికారుల బృందం మండలంలోని రాజాం, కందిపూడి, నీలకంఠాపురం తదితర గ్రామాల్లో శనివారం పర్యటించి, వరి నాట్లను పరిశీలించింది. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వరినాట్లు ఎదగలేదని పలువురు రైతులు... బృంద సభ్యులకు తెలిపారు. మోహనరావు మాట్లాడుతూ ఈ ఏడాది సాధారణ వర్షపాతమే కురిసినా అవసరమైన సమయంలో వానలు కురవలేదని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. సబ్సిడీపై అపరాలు అందజేయడంతో పాటు బ్యాంకుల ద్వారా ఆవులు, గేదెల కొనుగోలుకు రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్కో రైతుకురూ. 50 వేల రుణాన్ని 11 శాతం వడ్డీతో అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ప్రసాద్, జిల్లా ఉద్యానశాఖాధికారి ప్రభాకరరావు, మండల వ్యవసాయశాఖాధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద కేంద్రంలో మౌలిక సదుపాయాలు



సీలింగ్ పనులు చేస్తున్న సిబ్బంది

అనకాపల్లిటౌన్: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ ఆవరణలోని ఆయుర్వేద కేంద్రంలో రూ.3.50 లక్షల వ్యయంతో మౌలికసదుపాయాలు కల్పిస్తున్నట్టు జిల్లా ఆయుర్వేద విభాగం వైద్యురాలు కె.లావణ్య శనివారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో తాగునీటి పైపులైన్లు, మరుగుదొడ్డి, రోగులు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, మెయిన్‌రోడ్డు వద్ద ముఖద్వారం, ఆయుర్వేద కేంద్రం చుట్టూ పచ్చని మొక్కలు నాటడడం, భవనంలో శ్లాబ్ సీలింగ్ వంటి పనులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నెలరోజుల్లో పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పంచకర్మ ఆయుష్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్టు ఆమె తెలిపారు.

శక్తి ప్రదాయిని.. ముక్తి ప్రసాదిని

జిల్లాలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. వివిధ అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మను కనులారా వీక్షిస్తూ భక్తులు పరవశించిపోతున్నారు. తమ భాగ్యానికి మురిసిపోతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అమ్మవారిని మహాలక్ష్మిగా, భద్రకాళిగా, మహిషాసురమర్దనిగా, రాజరాజేశ్వరిగా ఇలా వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.అనకాపల్లి నూకాంబిక ఆలయంలో సహస్ర కమలలతో అర్చించారు. అచ్యుతాపురం తిమ్మరాజుపేటలో భారీ ఎత్తున ఘటాల ఊరేగింపు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



యలమంచిలి గాయత్రీ అధ్యాత్మిక జ్ఞానపీఠంలో రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



ప్రత్యేక అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఉత్సవ విగ్రహం



కశింకోట మండలం తాళ్లపాలెం పాల కేంద్రం వద్ద నెలకొల్పిన నవ దుర్గల విగ్రహాలు

చికిత్స పొందుతూ రిమాండ్ ఖైదీ మృతి

ఆరిలోవ(విశాఖ): కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఓ రిమాండ్ ఖైదీ మృతి చెందాడు. విశాఖ కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. గంజాయి కేసులో నిందితుడిగా కశింకోటకు చెందిన కె.నాగరాజు(32) ఈ ఏడాది మార్చిలో విశాఖ కేంద్ర కారాగారానికి వచ్చాడు. అప్పటి నుంచి ఇక్కడ రిమాండ్‌లో ఉంటున్నాడు. జైల్‌కు వచ్చినప్పటికే మద్యానికి బానిసయ్యాడు. దీనివల్ల ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. మూడు నెలలుగా జైలులో ఆస్పత్రి వైద్యులతో పాటు కేజీహెచ్‌లో డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో ఈనెల 7న కేజీహెచ్ జైలు వార్డులో చేర్పించారు. అప్పటి నుంచి అక్కడ చికిత్స పొందుతున్న నాగరాజు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ సమాచారాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసినట్టు సూపరింటెండెంట్ తెలిపారు.

వంట ఏజెన్సీలకు కొత్త పాత్రలు

- ప్రభుత్వ స్కూళ్లకు నాణ్యమైన స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రల సరఫరా
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా 5 నుంచి 11 రకాల వస్తువులు
- జిల్లాలో 1,432 స్కూళ్లకు అందజేత

అనకాపల్లి రూరల్: మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వంట పాత్రలు లేక ఇబ్బందిపడడాన్ని గమనించిన ప్రభుత్వం స్టీల్ డబరాలు, బేసిన్లు, వంటి సామగ్రిని అందజేయాలని నిర్ణయించింది. ఇందుకోసం జిల్లా అధికారులు పంపిన ప్రతిపాదనలను ఆమోదించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. నాణ్యమైన విద్యనందించడమే కాకుండా పోషకాహారంతో కూడిన రుచికరమైన భోజనాన్ని జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తోంది. ఇందుకోసం పలుమార్లు మెనూలో సైతం మార్పులు చేసి రుచి,శుచికరమైన ఆహార పదార్థాలు వండిపెట్టేలా చర్యలు తీసుకుంది. వారానికి ఐదు రోజులు కోడి గుడ్లు, సోమ, బుధ, శుక్ర వారాల్లో చిక్కీ, మంగళ, గురు, శని వారాల్లో రాగి జావ అందిస్తోంది. జగనన్న గోరుముద్ద పథకాన్ని మరింత సమర్థంగా నిర్వహించే క్రమంలో మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసే ఏజెన్సీలకు ప్రభుత్వం వివిధ రకాల వంట పాత్రలు అందజేసేందుకు చర్యలు చేపట్టింది. 10 ఏళ్ల క్రితం పంపిణీ చేసిన వంట సామగ్రినే ఏజెన్సీల నిర్వాహకులు వినియోగిస్తున్నారు.అవన్నీ దాదాపుగా పాడయ్యేదశకు చేరుకోవడంతో ఏజెన్సీల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు.

తీరనున్న వంట పాత్రల సమస్య

నిత్యం భోజనం వండి వార్చే ఏజెన్సీలకు వంట పాత్రల సమస్య వేధిస్తోంది. 2010లో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం వంట ఏజెన్సీలకు పాత్రలు ఇచ్చింది. అప్పటి నుంచి వాటినే ఉపయోగిస్తుండడంతో పాడైపోయిన వాటితో వంటలు చేసేందుకు మహిళలు అవస్థలు పడాల్సి వస్తోంది. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చివేశారు. నాడు-నేడు పథకంతో వసతులు మెరుగుపరచడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది.ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజనం వండిపెట్టే ఏజెన్సీలకు కూడా వంట పాత్రల సమస్య ఎదురైంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించడానికి కొత్త పాత్రల పంపిణీ చేపట్టింది.

6 కేటగిరీలుగా పాఠశాలలకు పాత్రలు సరఫరా

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా జిల్లాలో 1,432 పాఠశాలలను 6 కేటగిరీలుగా విభజించారు. 30 లోపు విద్యార్థులున్న పాఠశాలలను ఎ కేటగిరీగా, 31నుంచి 50 వరకు ఉంటే బి, 51నుంచి 150 మధ్య ఉంటే సి, 151 నుంచి 250 మధ్య డి, 251నుంచి 400 మధ్య ఉంటే ఈ, 400 అంతకంటే ఎక్కువ ఉంటే ఎఫ్ కేటగిరీగా పాఠశాలలను విభజించారు. ఎ, బి కేటగిరీలకు 5, సి, డి, ఇ, కేటగిరీలకు 6, ఈ, ఎఫ్ కేటగిరీలకు 11 చొప్పున డబరాలు, బేసిన్లు, కురిపి, హస్తాలు, వడ్డన చేసేందుకు స్టీలు పాత్రలు అందజేస్తున్నారు. జిల్లాలో 648 ఎ కేటగిరీ, 254 బి, 316 సి, 78 డి, 61 ఈ, 75 ఎఫ్ కేటగిరీ పాఠశాలలను ఎంపిక చేశారు. ప్రస్తుతం కొత్త వంట సామగ్రిని మండల కేంద్రాలకు చేర్చారు. వీటి పరిశీలన, విభజన కూడా పూర్తయింది. ఇప్పటికే సగానికి సైతం పాత్రలను పాఠశాలలకు అందజేశారు. మిగతా స్కూళ్లకు దసరా సెలవులు తర్వాత అందజేయనున్నారు



చోడవరంలో వంటపాత్రలను పరిశీలిస్తున్న అధికారులు

మరింత పకడ్బందీగా గోరుముద్ద



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెట్టే ఏజెన్సీలకు కొత్త వంట పాత్రలు ఇస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయంతో మరింత శుచిగా ఆహార పదార్థాలు వండి పెట్టడానికి వీలు కలిగింది. ఇప్పటికే కొత్త వంట పాత్రలను మండల కేంద్రాల్లో ఎంఆర్‌సీలకు ఎండీయూ వాహనాల ద్వారా పంపించాం. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొత్త వంట పాత్రలను మిడ్ డే మీల్ ఏజెన్సీలకు అందజేయాలి.దీంతో నిర్వాహకుల కష్టాలు తీరినట్టే

-ఎం. వెంకటలక్ష్మమ్మ, డీఈవో, అనకాపల్లి

అమర వీరుల సేవలు చిరస్మరణీయం



పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీలు విజయ భాస్కర్, అధిరాజ్ సింగ్ రాణా

- కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

సాక్షి, అనకాపల్లి: పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు. విధి నిర్వహణలో అసువులుబాసిన వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్మృతి స్థూపం వద్ద ఎస్పీ మురళీకృష్ణతో కలిసి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ.. టెక్నాలజీలో వచ్చిన మార్పుల దృష్ట్యా పోలీసు శాఖ పలు సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. గతంలో సంఘవిద్రోహక శక్తుల నుంచి మాత్రమే సవాళ్లు ఎదురయ్యేవని, ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల నుంచి కూడా పోలీసుశాఖ సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. వివిధ విభాగాల పోలీసు అధికారులు సిబ్బంది విశేషసేవలందిస్తున్నారని చెప్పారు. వారిని అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాదికి దేశ వ్యాప్తంగా 188 మంది పోలీసు సిబ్బంది, మన రాష్ట్రంలో ఒకరు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించినట్టు చెప్పారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పలు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

అమరవీరుల కుటుంబాలకు చెక్కులు

13 మంది అమరవీరులకు చెందిన కుటుంబాలకు రూ.10 వేల చొప్పున చెక్కులను కలెక్టర్ అందజేశారు. ఈనెల 21 నుంచి 31వ తేదీ రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమర వీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోలీసులు అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ చదవగా, ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జేసీ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి జి.గంగరాజు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ కోర్టు అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పి.ప్రదీప, 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అండ్ 12వ ఏడీఎంఎం కోర్టు జడ్జి బి.వి.విజయలక్ష్మి, 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అండ్ 13వ ఏడీఎంఎం కోర్టు జడ్జి ఎం.శివ కిరణ్ తదితరులు పోలీసు అమరుల స్మృతి స్థూపం వద్ద నివాళులర్పించారు.నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, పరిపాలనాధికారి బి.శారద,సీఐలు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, రవికుమార్, శ్రీను, ఈశ్వరరావు, రామకష్ణరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలపై విస్తృత ప్రచారం

- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి
- ఆకస్మికంగా అచ్చెర్ల శిబిరం సందర్శన

కశింకోట: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఎక్కువమంది రోగులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవి పటాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. మండలంలోని అచ్చెర్ల సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మారుమూలన ఉన్న శిబిరాన్ని ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంతమంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారని అధికారులను ప్రశ్నించారు. అప్పటికి సుమారు 200 మందికి సేవలందించినట్టు వివరించగా, ఈ సంఖ్య తక్కువగా ఉందని, విస్తృతంగా ప్రచారం కల్పించి అధిక సంఖ్యలో శిబిరాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిబిరం నిర్వహిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. జి.భీమవరంలో కూడా బాగా శిబిరాన్ని నిర్వహించారన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన పౌష్టికాహార, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన కూరగాయలు, పండ్ల ప్రదర్శనలను తిలకించారు. ప్రకృతి వ్యవసాయం మండల ఇన్‌చార్జి కూండ్రపు అరుణ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల గురించి విషయాన్ని వివరించారు. 104 వాహనంలో నిర్వహిస్తున్న ఈసీజీ పరీక్షలను పరిశీలించారు. అనంతరం కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎ.హేమంత్‌తో శిబిరం నిర్వహిస్తున్న తీరుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి జగదీష్, మండల ప్రత్యేక అధికారి ఎం.రోజారాణి, ఎంపీడీవో వి.వి.రవికుమార్, వైద్యులు యు.రమేష్, రవితేజ, పావని, అనిసిల్ ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.ఎస్.వి. ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్ కె.ఎస్.ఆర్.కె. నరసింగరావు, సర్పంచ్ నిమ్మదల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అచ్చెర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పంటల ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ రవి పటాన్‌శెట్టి

పేదల ఆరోగ్యానికి భద్రత

- వైద్య రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం.
- రూ.21.92 కోట్లతో కేజీహెచ్‌లో పలు అభివృద్ధి పనులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని
- ఏఎంసీ వందేళ్ల వేడుక పైలాన్ ఆవిష్కరణ

మహారాణిపేట : పేదల ఆరోగ్య భద్రత, ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలోని పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించేందుకు గాను కేజీహెచ్‌లో సుమారు రూ.21.92 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆమె శనివారం ప్రారంభించారు. ముందుగా కార్డియాలజీ విభాగంలో రూ.24 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన ఐసీయూ, ఎంసీయూ యూనిట్లను ప్రారంభించిన ఆమె విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.11.25 కోట్లతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ స్కానింగ్, రూ.3.82 కోట్లతో ఏర్పాటు చేసిన సీటీ స్కానింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కేంద్రాల్లో రూ.7 లక్షలతో మౌలికవసతులు కల్పించారు. తర్వాత రూ.2.38 కోట్లతో సమకూర్చిన తొమ్మిది అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో సమకూర్చిన స్కిల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అలాగే రూ.2.65 కోట్లతో సమకూర్చిన సర్జికల్, వైద్య పరికరాలను మంత్రి చేతుల మీదుగా అందుబాటులోకి తీసుకొచ్చారు. చివరిగా ఆంధ్ర వైద్య కళాశాల వద్ద వందేళ్ల వేడుకను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పైలాన్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, వైద్యులతో కలిసి పైలాన్ వద్ద ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల వద్దకు వెళ్లి సేవలందించామని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా క్షేత్ర స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విమ్స్ అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించామని తెలిపారు. కార్యక్రమాల్లో కలెక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జి.బుచ్చిరాజు పాల్గొన్నారు.



పునర్‌నిర్మించిన కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని

యూనిట్ల వివరాలు	ఖర్చు చేసిన నిధులు
ఎంఆర్ఐ స్కాన్ యూనిట్	రూ.11.25 కోట్లు
సీటీ స్కానింగ్ యూనిట్	రూ.3.82 కోట్లు
తొమ్మిది అంబులెన్స్‌లు	రూ.2.38 కోట్లు
కార్డియాలజీ విభాగం ఆధునికీకరణ	రూ.24 లక్షలు
స్కిల్ ల్యాబ్ ప్రారంభం	రూ.1.50 కోట్లు
వైద్య పరికరాలు	రూ. 2.65 కోట్లు

ఉసురు తీసిన మూఢ నమ్మకం

- చేతబడి అనుమానంతోనే హత్య
- చీడిక హత్య కేసు చేధించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రాణా

నక్కపల్లి : మూడురోజుల క్రితం చీడిక సమీపంలో జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు. చేతబడి అనుమానంతోనే దోసలపాడు గ్రామానికి చెందిన కొల్లి సూరిబాబును హత్య చేసినట్టు విచారణలో తేలిందని నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. శనివారం ఆయన నక్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఈ నెల18న కొండపైకి మేకలను తీసుకువెళ్లిన సూరిబాబును అదే గ్రామానికి చెందిన అతని సమీప బంధువు కొల్లి రమణ కర్రతో కొట్టి హత్య చేసినట్టు తెలిపారు. రమణకు చెందిన 2 మేకలు ఒక గేదె చనిపోవడంతో అందుకు సూరిబాబు చేతబడి చేయడమే కారణమని అనుమానించిన రమణ అదను చూసి సూరిబాబును హత్య చేశాడని తెలిపారు. అలాగే ఇద్దరి మధ్య భూ వివాదాలు కూడా ఉన్నాయన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్‌ఐ శిరీషల ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో దర్యాప్తు చేపట్టి నిందితుడిని శనివారం అరెస్టు చేయడం జరిగిందన్నారు.. హత్యకేసును తొందరగా చేధించిన సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు. ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలన్నారు. ఈ సమావేశంలో సీఐ అప్పన్న, ఎస్‌ఐ శిరీషలు ఉన్నారు.


హతుడు సూరిబాబు (ఫైల్)


హత్యకేసు వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రాణా

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

- మెప్మా బజార్‌ను ప్రారంభించిన నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఇక్కడ మార్టులో అమ్మకానికి ఉంచిన తినుబండారాలు, కాస్మొటిక్స్, దుస్తులు వివిధ రకాల వస్తువులను పరిశీలించి, వాటి ద్వారా చేకూరుతున్న లబ్ధి గురించి మహిళలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు స్వశక్తితో రాణించడానికి ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాన్ని మరింత సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరు వ్యాపార రంగంలో రాణిస్తూ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ మెప్మా బజారులోని వస్తువులను కొనుగోలు చేసి డ్వాక్రా మహిళలకు అండగా నిలవాలన్నారు. మెప్మా పీడీ సరోజిని మాట్లాడుతూ మెప్మా మాల్స్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందన్నారు. ఒక్కొక్క ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యురాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు రుణ సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో 1,200 స్వయం సహాయక గ్రూపుల సభ్యులు బ్యాంకు రుణాలు తీసుకుని సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నారన్నారు. ఆ రుణాలతో సొంతంగా వస్తువులు తయారు చేయడంతోపాటు వివిధ వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా రాణిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారన్నారు. తొందరలోనే జిల్లాలోని నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీల్లో జగనన్న మహిళా మార్టులను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. వీటిలో మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు బయట మార్కెట్ కంటే తక్కువ ధరకే లభిస్తాయన్నారు. ఆర్డీవో హెచ్.వి.జయరాం, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కొనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, పార్టీ నాయకులు యాదగిరి శేషు, ఏఎంసీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, మెప్మా సీవోలు రమాదేవి, రవి, ఆర్పీలు, సీఎల్ఆర్పీలు పాల్గొన్నారు.


మెప్మా బజార్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్


ఎమ్మెల్యే గణేష్‌కు పంచదార చిలకను అందజేస్తున్న ఎస్‌హెచ్‌జీ సభ్యులు

పెదపల్లిలో ఎలుగుబంటి సంచారం

- తోటల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న రైతులు
- పరిశీలించిన అటవీశాఖాధికారులు

యలమంచిలి(అనకాపల్లి రూరల్): యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పెదపల్లి సమీపంలో జీడిమామిడి తోటలో ఎలుగుబంటి సంచరించింది. గురువారం సాయంత్రం, శుక్రవారం ఉదయం 11.30 గంటల సమయంలో రెండేళ్ల వయసున్న ఎలుగుబంటి అప్పికొండ రాముకు చెందిన జీడిమామిడి తోట వద్దకు వచ్చింది. అక్కడ పశువుల పాక వద్ద గోళెంలో నీళ్లు తాగి అడవిలోకి వెళ్లిపోయింది. ఎలుగును చూసిన రైతు రాము, అతని భార్య, తమ్ముడు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర, దాసరి కుమార్ తదితర పెద్దల ద్వారా యలమంచిలి అటవీశాఖాధికారులకు తెలియజేశారు. శనివారం పెదపల్లి, రేగుపాలెం అటవీ బీట్ అధికారులు షేక్ మదీనా, వేణుకుమారి ఆ ప్రాంతానికి వెళ్లి ఎలుగు పాదముద్రలను పరిశీలించారు. దాహార్తిని తీర్చుకోడానికి వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నట్టు భావిస్తున్నారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొన్ని రోజుల పాటు రైతులు ఒంటరిగా పొలాల్లోకి వెళ్లకూడదని మైకులో గ్రామస్తులకు తెలియజేశారు.


ఎలుగు సంచరించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అటవీ బీట్ అధికారులు షేక్ మదీనా, వేణుకుమారి

ఈ నెలలో 19 శాతమే కురిసిన వర్షం

- ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ జగన్నాథరావు



అనకాపల్లి టౌన్: జిల్లాలో ఖరీఫ్ పంటకు వర్షాలు జీవనాధారంగా మారాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం(ఆర్ఏఆర్ఎస్) ఏడీఆర్ పీవీకే జగన్నాథరావు తెలిపారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్‌లో శనివారం జరిగిన టీఎస్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మాసంలో కురిసిన వర్షాలతో 80 శాతం వరినాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ నెలలో 230 మి.మీ సాధారణ వర్షపాతానికి కేవలం 45 మి.మీ. నమోదైందని, 19 శాతం వర్షం మాత్రమే కురిసిందన్నారు. పొట్టదశలో వరిపంటకు వర్షాభావ పరిస్థితులు రైతులను నిరాశకు గురి చేశాయన్నారు. రాబోయే వారం పది రోజుల్లో వర్షాలు కురవని పక్షంలో వరిపంటకు తీవ్ర నష్టం ఏర్పడే అవకాశముందన్నారు. వరిలో పాముపొడ, దోమ, ఆకుముడత తెగుళ్లు ఆశించే అవకాశమున్నందున నివారణ చర్యలపై శాస్త్రవేత్తల సహాయం తీసుకోవాలన్నారు. జీవన ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించి ఖర్చు తగ్గించుకునే విధానాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కె.వి.రమణమూర్తి, ముకుందరావు, ఎం.విశాలాక్షి, ఎ.శిరీష, పి.శ్రీదేవి, డి.ఉమామహేశ్వరరావు, ఎం.బి.జి.ఎస్.కుమారి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Automobiles

VEHICLES FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]

Education

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5006]

Real Estate

■ D - Farm Patta Assind Lands అన్ని కొనబడును. Courtలో ఉన్న Revenu Problemsలో ఉన్న ఇల్లు, సైట్స్‌పై Finance చేయబడును. ఫోన్ : 96663 47777 [V-797379]

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

■ Quality Materialతో అన్ని ఏరియాలలో Individual / Duplex Houses and Aparmtents Constructions చేయబడును. Developments చేయబడును. ఫోన్ : 70934 61404 [V- 2581]

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి నీళ్ల బోర్‌వెల్ నుంచి సీలింగ్, ఫుట్టి అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

FLAT FOR SALE

■ 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2215]

■ 2&3 BHK Ready to occupy & under construction Flats available Nr. Rajiv Nagar, Kurmannapalem, 1 KM from Aganampudi Toll Gate. Ph : 98497 69709, 93914 25577 [V- 5944]

FLATS FOR SALE

2 BHK Deluxe Flats for Sale, Only West Facing ♦No GST, ♦READY TO OCCUPY P.M.Palem Last Bus Stop, Near Sai Baba Temple. ✆ 93933 89389

■ 28 లక్షలకే వైజాగ్‌లో మెగా గేటెడ్‌లో 162 సౌకర్యాలతో 2 BHK Flats కలవు. 15 వేలు రెంట్, లోన్ గ్యారెంటీ. ఫోన్ : 80741 08774 [V- 5942]

■ 3BHK 1795 St. Flat for sale W/F 8th floor, 806 with interior, 2 Car Parks in Lansum Greens Madhavadhara. Cont : 75697 97817, 98664 44676 [V- 11144]

■ Gajuwaka Police Station Backside L.V.Nagar 1050 Sft (2BHK) 1200 Sft (3BHK) Flats For Sale. Ready to Occupy. Cont : 70931 66570 [V- 2732]

■ New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82788 [V-2209]

■ 1150 Sft 3 Bed Rooms 1st Floor Narayana Residency, Flat No.104, P.M. Palem 3rd Bus Stop, Carshed. Car parking also Available. Ph : 90593 35347, 92934 44554 [V-797373]

■ 1050 Sft., 2 BHK Luxury Flat E/F Anagha Residency, F/No: 501, 5th Floor, Ready to Occupy Opp : Bhashyam Public School, Ravi Nagar, Naiduthota. Ph : 94901 49100 [V- 797331]

■ 2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 32 Lakshs. Ph : 98486 51816 [V-797426]

■ 3 BHK - Fully Furnished, W/F, 1540 Sft, 1/8 Floors, Direct Car drop at Door Facility. beside Gayatri Medical College, Kommadi. Cell: 88612 28986 [V- 776859]

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈచ్ ఫ్లోర్ 1650 Sft. N/W కార్నర్, 3B/R, పుట్టి, ఫాల్‌సీలింగ్, లిఫ్ట్, కార్ పార్కింగ్, సూపర్‌క్వాలిటీ. ఫోన్ : 98857 57485, 99593 55882 [V- 2762]

■ 2 BHK Flats @ CBM Compound and Official Colony 3rd Street For Sale for More Detail's. Cont : 98483 75219 / 99859 77407 [V-3280]

■ 1065 SFT, 1125 SFT 2BHK P.M PELAM LAST BUS STOP 1495 SFT GAYATRI COLLEGE BACK GATE. 9440129192, 9908718999. [C-776977]

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

KALIDINDI GOLDEN COUNTY
బంగారంలాంటి అవకాశం!!
కలిదిండి గోల్డెన్ కౌంటీ అనకాపల్లి దగ్గరలో
• 150, 200 చ॥గ॥ ల ప్లాట్లు, చ॥గ॥ 4999/-
• 80% డెవలప్‌మెంట్స్ పూర్తిచేయబడ్డాయి
EMI సదుపాయం కలదు
మరిన్ని వివరాలకు: కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

■ వేపగుంట, కృష్ణరాయపురం, 955sft, 2BHK రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7781]

HOUSE FOR SALE

■ Independent House, 770 Sft, 2 Bedded, 14yrs old, 154 Sq.yds, Kasimkota Mandalam, Anakapalli Dist, 1km from Highway. 35 Lakhs. Ph : 93932 66016 [V-2167]

■ పెందుర్తి – ప్రశాంతినగర్‌లో 267 చ॥గ॥లో G+1 పాత ఇల్లు (బిల్డింగ్) అమ్మకంనకు కలదు. సంప్రదించండి : 94932 49994 [V-2772]

■ Group House for Sale Individual 2nd Floor E/F 1200 Sft. Rythubazar Backside, Gopalapatnam. Ph : 91829 38301, 79786 90116 [V- 797428]

■ హౌస్ ఫర్ సేల్: సుజాతనగర్, పెందుర్తి (విశాఖపట్నం సిటి)లో పడమర, దక్షిణం రోడ్ ఫేసింగ్‌తో ప్రైమ్‌లొకేషన్, 4 రోడ్ జంక్షన్‌లో కమర్షియల్ బిట్ 330చ॥గజములు గల ఇల్లు అమ్మబడును. సం॥ ✆ 9110542711(w.e), 91778 14567. [O-191647]

వ్యవసాయ భూమి అమ్మకం

■ అనకాపల్లి లక్ష్మీదేవిపేట, వ్యవసాయ పరిశోధన క్షేత్రమునకు ఆనుకొని 80 సెంట్లు పంట పొలం అమ్మకానికి కలదు. ఫోన్ : 70366 58778, 87926 34454 [V- 791072]

LAND REQUIRED

■ లే అవుట్స్ మరియు అపార్ట్‌మెంట్స్ కట్టడానికి ల్యాండ్ JD / కొనడానికి కావలెను. నో ఏజెంట్స్ ప్లీజ్. సంప్ర : 96636 14614 [V-797374]

LEASE / SALE

■ లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్ 9396558800, 9246628802 [G-7780]

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1866]

PLOT FOR SALE

■ దసరా కానుక : ఆనందపురంలో VMRDA & RERA అప్రూవ్, బ్యాంక్‌లోన్‌తో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Plots కలవు. ప్లాటు కొనుగోలుపై 5 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్: 79896 04178 [V- 2873]

■ మధురవాడ ఏరియా బక్కన్నపాలెం వికలాంగుల ITI ప్రక్కన, B.N.Reddy Layoutలో, VUDA Approved 130, 167, 233, 267, 311, చ॥గల E/W/S Facing Plots అమ్మకంనకు కలవు. ఫోన్ : 98481 82512, 96401 23102 [V-2181]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797358]

■ అత్యంత లాభాల ఫాం లాండ్ స్థలాన్ని, 5 లక్షల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థలం మరియు దాని ఫలసాయం విలువ కాకుండా, అదనంగా 9 లాభాలతో 50 లక్షల ఫలితాన్ని పొందుటకు. సంప్ర : 94925 24807 [V- 797360]

■ Spot Registration VMRDA & RERA Approved Plots @ Kothavalasa, Bhagapuram & Atchutapuram For More Details. Ph : 99492 33989 [V-797369]

■ దసరా ఆఫర్ : GVMC 77వ వార్డులో 6 లక్షలకే 111 గజాలు, 150 ప్లాట్స్ కలవు. దగ్గరలో ఇల్లులు, బస్సులు అన్ని సౌకర్యాలు కలవు. Reg. ఫ్రీ, EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 794493]

■ Dasara Offer, Farm Lands Layouts Launchign in Vizag, Anakapalli, Thattabanda Offer Sqy Flat Rs. 2000, 3000. Reddy - 81370 86677 [V- 11170]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 5800/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1867]

■ Commercial 77 Sqyd. Rly. Station Rd, 80 Sqyd. Dondaparthi Main Rd, 435 Sqyd, Madhurawada Main Rd, 225 Sqyd, Residential, Madhurawada Area for sale. Ph : 91543 50444 [V- 5943]

SHOP FOR SALE

■ జగదాంబ జంక్షన్ నుండి సెంట్ ఆంథోని చర్చికి వెళ్ళే రోడ్డులో గ్రౌండ్ & సెల్లార్ నందు మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న "VAJ KOKILA MATCHINGS" (చీరాల వారి క్లాత్ షాప్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98660 39416, 81427 37848 [V-797338]

COMMERCIAL SITE FOR SALE

330 Sq.Yds., Proposed Construction: 6000 Sft. @ 104 Area Bus Stop, BRTS Road Facing. ✆ 8897537304

SITE DEVELOPMENT

■ Site Development కొరకు గాజువాక, శంకర్‌నగర్, లక్ష్మీకాంత్ సినిమాహాల్ బ్యాక్‌సైడ్ 400 గజాల స్థలం E/F Development కు కలదు. ఫోన్ : 98499 17258, 99894 34857 [V- 794495]

TO - LET

■ To - Let For Commercial Shop & Office. Purpose 850 Sft. Kommadhi to Sivasakthinagar Main Road Facing. Ph : 62815 24674 [V-776860]

■ 2000 Sft, 3 BHK, E/F with Furnishing, Jastisqure Apartment at Pandurangapuram Beach Road. Ph : 98481 96652 [V-4415]

■ 3 BHK 1800 Sft Flat for Rent Near Iskon Temple Sagarnagar Vizag. Contact : 93931 01066 [V-6613]

■ 2 BHK with Furniture for 2 Person / Small Family for Rent @ 12k, East Facing, 2nd Floor @ Marripalem, 104 Area. Cont : 99665 11177 [V- 2575]

TO-LET COMMERCIAL

■ 4500 Sft Commercial Space in 1st Floor. East Facing Adusha Towers Shankar Mattam Main Road Show rooms / Offices. Cont : 98491 66075 [V-11217]

■ 1800 Sft Commercial in B.K. Towers Akkayyapalem Main Road Provided Fully Furnished A/C's in 3rd Floor for Offices / Banks. Cont : 98491 66075 [V-11220]

■ 200 Sft Commercial for Startup Offices in B.K. Towers Akkayyapalem Main Road Fully Furnished per Month 7,000/-. Cont : 98491 66075 [V-11221]

Services

BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో హోమ్ ఫుడ్ కిచెన్ ని ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై. Ph: 6309527444 [H-193257]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

SEWING MACHINE

■ సింగర్, మెరిట్, ఉషా జానోమ్, షీలా మొదలైన అన్ని రకముల కుట్టుమిషన్లు మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. ఫ్యాషన్ మేకర్ డెమో చెప్పబడును. శ్రీ సంపత్ వినాయక. ఫోన్ : 97019 48532 [V- 11166]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2199]

■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2218]

Wanted

■ Wanted Female Bank Staff For Operations Manager / Receptionist / Computer Opetator / Digital Marketing Manager / Recrutment Manager. Age : 19 to 25 yrs. Qlf : Graduation / B.Arch or post Graduation in any stream. Salary : 15k to 25k. Freshers can also Apply. Free Training Accommodation will be provide. Mail id : vizagbankretailasset centre@gmail.com Ph : 93914 51032 [V- 797345]

■ ఇంటీరియల్ లో 2 సంవత్సరాలు అనుభవం కలిగిన టూ వీలర్ కల్గిన 25 సం॥ లోపు M/F కావలెను. Fixed Salary 20k. ఫోన్ : 93931 12203 [V- 797344]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221778]

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-447]

■ Part time Housekeeper required. 4 hrs work. salary 6000+ Bus pass Boy or Girl age Around 20yrs. Ph : 94410 23766 [V-4414]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, హెల్పర్లు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. PF, ESI, జీతం : 15వేలు, RSR, జగదాంబ థియేటర్ నుంచి జిల్లా కోర్టు రోడ్డులో, విమల్ షోరూమ్ పై, 3rd ఫ్లోర్, వైజాగ్. ఫోన్ : 87904 11889, 73065 82829 [V-1242]

■ Wanted Telecaller's Salary - 9k & Office Assistant 10k For IFB Franchaise. System Knowledge Must, Location MVP. Ph : 97019 98628, 89787 81529 [V-797430]

■ DTP ఆపరేటర్ (Male), (అను తెలుగు) Telugu & English టైపింగ్ వచ్చిన వారు కావలెను. ఏరియా : గోపాలపట్నం. ఫోన్ : 93931 12628 [V- 797435]

■ పెట్టుబడి, చదువు, వయసు అనుభవంతో నిమిత్తం లేకుండా స్త్రీ/పు పార్ట్ / ఫుల్ వర్క్ చేస్తూ ప్రతినెల 30 వేలుతో పాటు నెల్లో మీరు కోరిన బైక్ ఇన్సెంటివ్స్ లక్షకు పైగా. సంప్ర : 94925 24807 [V- 797372]

■ ప్రముఖ సౌత్ కొరియన్ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ (F), రిసెప్షనిస్ట్ (F), ఫీల్డ్ స్టాఫ్ (M/F) కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 70133 62799 [V-3265]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2771]

■ రిటైర్డ్, వి.ఆర్.ఎస్, సీనియర్ సిటిజన్స్ డిఫెన్స్ (R), హౌస్‌వైవ్స్ (45Y), ఫ్రీలాన్సర్స్ జాబ్, బ్యాంకింగ్ రంగంలో (VSP), వారంలో ఒక రోజు హాజరు మిగతా రోజులు ఇంటివద్దనే, కనీస విద్యార్హత : 10th పాస్, ఫిక్స్‌డ్ శాలరీ PF, ESI, ఇన్సెంటివ్స్, ఇంటర్నేషనల్ కన్వెన్షన్. Cell: 8886339797, 9949720870 [S-1191170]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068135]

■ SL హోం కేర్ వైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకు నర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను.ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 040-41892546 [G-7871]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకుExp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25,000/-వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882/ 9963489661 [HA-750]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9848571888 / 9640400073 [HA-723]

■ ఇంట్లోనే వుంటూ ఇద్దరు వృద్ధ స్త్రీలకు వంటకి మరియు కేర్ టేకర్ పనికి బ్రాహ్మణ స్త్రీ కావలెను సంప్రదించండి. ఫోన్ : 040-23731024, 9347531024 [H-193259]

■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రమ్ హోం కూడా ఉంది. 96661 01294 [G-45]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

27న బుచ్చెయ్యపేటలో 'జగనన్నకు చెబుదాం'

తుమ్మపాల : ఈనెల 27వ తేదీన బుచ్చయ్యపేట మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బస్ షెల్టర్ ఏర్పాటుకు వినతి



బస్‌షెల్టర్ కోరుతూ ఆర్టీసీ అధికారికి వినతిపత్రం అందిస్తున్న బల్లా నాగభూషణం తదితరులు

తుమ్మపాల: పట్టణంలో చిననాలుగు రోడ్ల కూడలిలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఈ జంక్షన్‌లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి కె.పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం, ఉపాధ్యక్షుడు వినకోట నీలేశ్‌గుప్తా, పట్నాల కృష్ణమోహన్, రొబ్బి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



తోటాడలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు

మునగపాక : తోటాడ పరిసరాల్లో లో-ఓల్టేజీ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. తోటాడలోని సీతారామ కాలనీ, తారకరామ కాలనీ, పద్మశాలి వీధి తదితర ప్రాంతాల్లో తరచూ ప్రజలు లోఓల్టేజి సమస్యతో సతమతం అవుతున్నారు. దీనిపై సర్పంచ్ దొడ్డి మంగవేణి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు దృష్టికి తీసుకురావడంతో ఆయన సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. తోటాడ హైస్కూల్ సమీపంలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చెంతనే అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చురుగ్గా సాగుతున్నాయి.



నూకాంబిక బాలాలయంలో కమలాలు తీసుకొస్తున్న ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ దంపతులు

శత్రు వినాశిని.. శక్తి స్వరూపిణి

శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో దుర్గమ్మకు విశేష పూజలు, అర్చనలు, అమ్మవారి ఆలయ ప్రాంగణాల్లో అన్నసమారాధనలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారు మహాలక్ష్మిగా, మహిషాసురమర్దినిగా, వ్యాఘ్రవాహినీదేవిగా, భద్రకాళిగా దర్శనమిచ్చి భక్తులను తరింపజేశారు.

- కొనసాగుతున్న దుర్గమ్మ పూజలు
- భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు



కనకదుర్గమ్మకు పసుపు కొమ్ములతో పూజ చేస్తున్న దాడి రత్నాకర్



మహాలక్ష్మీ అవతారంలో సతకంపట్టు కనకదుర్గమ్మ



మహిషాసురమర్దిని అవతారంలో గౌరీదేవి



భద్రకాళి అవతారంలో కన్యకా పరమేశ్వరి



కశింకోట వద్ద లలిత త్రిపుర సుందరి అవతారంలో దుర్గాదేవి



శాకంబరి అలంకరణలో నర్సింగరావుపేట చాకలిపేట కనకదుర్గమ్మ

అనకాపల్లిటౌన్ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన శనివారం అమ్మవారికి ఘనంగా పూజలు జరిగాయి. తెల్లవారు జాము నుంచే అమ్మవారి ఆలయాలు, మండపాలు దేవీ నామస్మరణతో మార్మోగాయి. మహిళలు, భవానీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు, హోమాలు, అన్నసమారాధనలు చేపట్టారు.

నూకాంబిక బాలాలయంలో..

అనకాపల్లి నూకాంబిక అమ్మవారి బాలాలయంలో గణపతిపూజ, కుంకుమపూజలు, హోమం నిర్వహించారు. ఉదయం సహస్ర కమలార్చన, తోమాల సేవ జరిగాయి. మధ్యాహ్నం అన్నసమారాధనను ధర్మకర్త గొల్లవిల్లి నర్సింగరావు ప్రారంభించారు. ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బండారు ప్రసాద్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవిగా సతకంపట్టు కనకదుర్గమ్మ..

స్థానిక గవరపాలెం సతకంపట్టు కనక దుర్గమ్మ వారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగారపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు, హోమాలు, ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ దంపతుల ఆర్థిక సాయంతో భవానీ మాలధారణ భక్తులకు మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు. ఆలయ వ్యవస్థాపకుడు పీవీ రమణ, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా గౌరీదేవి..

గవరపాలెం గౌరీ పంచాయతన ఆలయంలో గౌరీదేవి మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. మహిళా భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి ప్రదక్షిణ పూర్వక రథోత్సవం ఆలయ మండపంలో నిర్వహించారు. దేవాలయ అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ద రమణాజీ, కోశాధికారి కర్రి శివసూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

వ్యాఘ్రవాహినీదేవి అవతారంలో కామాక్షిదేవి..

నిదానందొడ్డి కామాక్షమ్మ ఆలయంలో కామాక్షిదేవి అమ్మవారు భక్తులకు వ్యాఘ్రవాహినీదేవిగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భద్రకాళి అవతారంలో కన్యకాపరమేశ్వరి..

స్థానిక మెయిన్‌రోడ్డు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భద్రకాళిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం శ్రీ సాయినాట్య భారతి అకాడమీ విద్యార్థులచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పి.శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



కోట్నీవీధి కనక దుర్గమ్మ వారి మందిరం వద్ద అన్న సమారాధనను ప్రారంభిస్తున్న సీవి మోహన్‌రావు, జానకీరామరాజు, జాజుల రమేష్



గవరపాలెం పార్కు సెంటర్ కనక దుర్గమ్మ వారిని దర్శించుకుంటున్న ఎస్‌డీ గ్రూప్ అధినేత శ్రీరామ్ దంపతులు

గవరపాలెం పార్కు సెంటర్ కనకదుర్గమ్మ మందిరంలో..

నవ యువతరం స్వచ్ఛంద సంస్థ, గవరపాలెం యూత్ ఆధ్వర్యంలో పార్కుసెంటర్ వద్ద కనక దుర్గమ్మ వారికి పంచామృతాభిషేకాలు, లక్ష పసుపు కొమ్ములతో అర్చన చేపట్టారు. ఎస్‌డీ గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ దంపతులు పూజలో పాల్గొన్నారు. మందిరం నిర్వాహకులు దూలం గోపి, మారిశెట్టి భాస్కర్, బుద్ద జగన్, యూసఫ్, భక్తులు పాల్గొన్నారు.

కోట్నీవీధి కనకదుర్గమ్మ మందిరంలో..

కోట్నీవీధి కనక దుర్గమ్మ మందిరంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మను పట్టణ సీవి దాడి మోహన్‌రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, 84వ వార్డు ఇన్‌చార్జి కె.రాఘవ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు దాడి రత్నాకర్ పూజలు..

గవరపాలెం పార్కు సెంటర్‌లో శివశక్తి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మను శనివారం వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ దర్శించుకుని, పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల ప్రారంభం నుంచి అఖండ దీపారాధన, బోనాల ఊరేగింపు, మారేడు దళాలతో శివార్చన, 1008 మంది మహిళలకు వాయినాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నూకాంబిక బాలాలయంలో ప్రత్యేక పూజలు..

నూకాంబిక బాలాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక హోమాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బండారు ప్రసాద్, చైర్మన్ కొణతాల మురళీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ బీవీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు పాల్గొంటారని వారు తెలిపారు.

స్థానిక లక్ష్మీదేవిపేట కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారిని ఆలయ కమిటీ సభ్యులు సింహ వాహనంపై ఊరేగించారు. ఈ ఊరేగింపులో వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొర్లి రాము, కార్యదర్శి ఏపూరి రమేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ జోగిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ దయ ప్రతి ఒక్కరిపై ఉండాలి..

కనక దుర్గమ్మ వారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అన్నారు. స్వగృహంలో శనివారం పారిశుధ్య కార్మికులతో పాటు మలేరియా విభాగం సిబ్బందికి వస్త్రాలు, స్టీల్‌సామగ్రి, మిఠాయిలు పంపిణీ చేశారు. విజయదశమిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సచివాలయ శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాలెంలో కలశాలతో భక్తుల ఊరేగింపు

కొత్తూరు కూడలిలో..

అనకాపల్లి రూరల్ : కొత్తూరు కూడలిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మను శనివారం అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు దాడి రత్నాకర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవీ నవరాత్రుల్లో అమ్మవారిని పలు రూపాల్లో దర్శించుకోవడం ద్వారా ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు పొందగలుగుతారన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు. సర్పంచ్ సప్పారపు లక్ష్మీప్రసన్న, స్థానిక పార్టీ నేతలు వరహాలబాబు, మేడిశెట్టి సత్తిబాబు, సిలపరశెట్టి బాబి, వార్డు సభ్యుడు దొడ్డి రమణ, పిసినికాడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, రమణబాబు, ఉల్లింగుల ఈశ్వరరావు, సూరి అప్పారావు, నాగు ,గైపూరి చిరంజీవి పాల్గొన్నారు.

తాళ్లపాలెం పాల కేంద్రం కూడలిలో..

కశింకోట : మండలంలోని తాళ్లపాలెంలో పాల కేంద్రం కూడలి వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ దుర్గాదేవి విగ్రహంతో పాటు అమ్మవారి తొమ్మిది అవతారాలైన బాలా త్రిపుర సుందరి, గాయత్రి, మహాలక్ష్మి, సరస్వతి, లలితా త్రిపుర సుందరి, అన్నపూర్ణ, దుర్గామాత, మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరి విగ్రహాలు నెలకొల్పారు. భవానీ భక్తులు వారం రోజులుగా ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు.

లలితా త్రిపుర సుందరిగా కనక దుర్గమ్మ..

స్థానిక జాతీయ రహదారి పక్కన కొలువైన కనక దుర్గమ్మ శనివారం లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో కనువిందు చేశారు. అమ్మవారు సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు. తాళ్లపాలెంలో కలశాల ప్రదర్శన నిర్వహించారు. రామాలయం నుంచి మహిళలు కలశాలను శిరస్సుపై పెట్టుకుని తాళ్లపాలెం కూడలి వరకు సాగిపోయారు. అక్కడి నుంచి తిరిగి రామాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. భవానీ భక్తులు పాల్గొని సందడి చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభనారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు చిన్ని సన్యాసినాయుడు పాల్గొన్నారు. తాళ్లపాలెం కూడలిలో బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవానీ, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కనకదుర్గమ్మ సింహ వాహనాన్ని మోస్తున్న దాడి రత్నాకర్



కార్మికులకు స్టీల్‌సామగ్రి, మిఠాయిలు అందిస్తున్న మందపాటి సునీత



కొత్తూరు కూడలిలో అన్నప్రసాదం వడ్డిస్తున్న దాడి రత్నాకర్

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 1,357 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,000	4,290
రెండో రకం	3,700	4,220
మూడోరకం	3,400	3,620

అనకాపల్లి సినిమాలు

టైగర్ నాగేశ్వరరావు	: రాజా
లియో	:సత్యనారాయణస్క్రీన్-1
చిన్నా	:సత్యనారాయణస్క్రీన్-2
భగవంత్ కేసరి	: షిర్డిసాయి
టైగర్ నాగేశ్వరరావు	: పర్తిసాయి
గణపథ్(తెలుగు)	: వెంకటేశ్వర
800	: శ్రీసత్య
భగవంత్ కేసరి	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయం రక్తనిధి కేంద్రంలో 29 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. 'ఎ' పాజిటివ్-10 యూనిట్లు, 'బి' పాజిటివ్-10 యూనిట్లు, 'ఒ' పాజిటివ్-5 యూనిట్లు, 'ఒ' నెగెటివ్-2 యూనిట్లు, 'ఎబి' పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు ప్రతినిధి యు.లోకేష్(9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 413 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 368 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.



అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక దిశ పోలీస్‌స్టేషన్‌లో శనివారం డీఎస్పీ మళ్ల మహేష్, ఎస్‌ఐలు శేఖర్‌బాబు, సావిత్రిలను సత్కరిస్తున్న కాండ్రేగుల అప్పారావు, విశ్రాంత ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్ శరగడం నూకరాజు, జయలక్ష్మి దంపతులు

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

మునగపాక: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు అన్నారు, ఒంపోలులో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలందించేందుకు అందుబాటులోకి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజల నుంచి విశేష స్పందన అందుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్ సూరిబాబు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి జానకీరామ్, వైఎస్సార్‌సీపీ నేతలు శ్రీరామమూర్తి, జానకీరామ్ పాల్గొన్నారు.



ఒంపోలులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

సహకార సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మునగపాక : సహకార సంఘ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగులాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మళ్ల ఉమా మహేశ్వరరావు కోరారు. నాగులాపల్లి పీఏసీఎస్ ద్వారా జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా 13 మంది మహిళా పాడి రైతులకు రూ.6లక్షల రుణం అందజేశారు. సంఘ సభ్యులకు రూ.6.43 లక్షల మేర బోనస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘ సభ్యులకు అవసరమయ్యే సేవలను అందజేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అమూల్ దోహదపడుతుందన్నారు. సంఘ సభ్యులను ప్రోత్సహించేందుకు బోనస్ అందజేస్తున్నామన్నారు. 15శాతం మేర బోనస్ అందజేసి సభ్యులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు నరాలశెట్టి బాబూరావు, కొయిలాడ ఎర్రయ్యనాయుడు, సీఈవో మళ్ల స్వామి, సభ్యులు వెంకటప్పారావు, మళ్ల ఆదినారాయణ, సూరిఅప్పారావు, కృష్ణ, శరగడం లక్ష్మి పాల్గొన్నారు.



మహిళా రైతులకు రుణం అందజేస్తున్న నాగులాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరరావు

విద్య, వైద్యం రెండు కళ్లుగా జగనన్న సుపరిపాలన



రోగికి మందులు అందజేస్తున్న మందపాటి జానకీరామరాజు



అచ్చెర్ల శిబిరంలో రోగులకు బీపీ పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

- వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు

అనకాపల్లిటౌన్ : ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో పెదరెల్లివీధి సచివాలయం పరిధి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్య, వైద్యం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 108, 104 వాహనాల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. సచివాలయం పరిధిలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు ఇంటింటి సర్వే చేస్తు, ప్రజలకు రక్త, బీపీ పరీక్షలు చేసి, టోకెన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో నలుగురు స్పెషలిస్టు వైద్యులు రోగులకు సేవలందించడమే కాకుండా ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు, వైద్యురాలు ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ ఉద్యోగులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.



అచ్చెర్ల శిబిరంలో మందులు అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది



గోకివానిపాలెం నుంచి ఆటోలో అచ్చెర్ల శిబిరానికి తరలి వస్తున్న ప్రజలు

అచ్చెర్లలో..

కశింకోట : మండలంలోని అచ్చెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష ప్రజాదరణ లభించింది. 367 మందికి వైద్య సేవలందించారు. వీరిలో వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21 మందిని కేటరాక్ట్ ఆపరేషన్లకు, 56 మందిని కళ్లద్దాలకు సిఫారసు చేశారు. వైద్యులు రవితేజ, అన్‌సిల్ ప్రసాద్, జి.పావని, పీహెచ్‌సీ వైద్యుడు యు.రమేష్ వైద్య సేవలందించారు. ఆప్తాల్మిక్ అధికారి పవన్ కల్యాణ్ కంటి రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఆపరేషన్లు, కళ్లద్దాలు ఇవ్వడానికి సిఫారసు చేశారు.

అచ్చెర్లతోపాటు శివారు గ్రామాలైన కొత్త అచ్చెర్ల, మోసయ్యపేట, గోకివానిపాలెం, గమినిపేట గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఆరోగ్య సేవలు వినియోగించుకున్నారు. శిబిరానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గోకివానిపాలెం ఉన్నందున సొంత ఖర్చుతో ఆటోల్లో పలువురు శిబిరానికి చేరి మరీ వైద్య సేవలు పొందారు. జిల్లా ప్రోగ్రాం అధికారి జగదీష్, మండల ప్రత్యేక అధికారి ఎం.రోజారాణి, ఎంపీడీవో వి.వి.రవికుమార్ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు సేవలందించారు.

శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం



ర్యాలీలో పాల్గొన్న ఎస్‌ఐ సురేష్ తదితరులు

సబ్బవరం: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను కూడా లెక్క చేయరని ఎస్‌ఐ ఎల్.సురేష్ అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్బవరం పోలీస్ స్టేషన్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 31 వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కెటీఎస్ రావు, సత్యనారాయణ,తాతారావు,నర్సింగరావు,శేషు కుమార్, కృష్ణ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.